Regd. No.
H. NL. 18
సంపుటి: 56
సంచిక: 24

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

14-6-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# జి. ప. ను గబ్బు పట్టించారు!



డాక్టర్ సి.హెచ్. బాలచెన్నయ్యగారు 1981 జూన్ లో వెంకటాచలం పంచాయతీసమితి అధ్యక్షుడుగా దిగ్విజయంగా ఎన్నుకోబడినప్పుడుకాని; 1983 మార్చి 10 తేది జిల్లాపరిషత్తు ఛైర్మెన్ పదవి అలంకరించినప్పుడుకాని ఆయనమీద అందరూ చాలాపెద్ద ఆశలు పెట్టుకున్నారు; ఆయన, ఆయన పరిపాలన ఆదర్శవంతంగా వుండగలదని గొప్పగా ఆశించారు. దానికి కారణం ఆయన రాజకీయవాది కాకపోవడం, ప్రజా సేవా రంగంలో క్రొత్తగా అడుగుపెట్టడం, యువకుడు విద్యాధికుడు కావడం.... ఈ అన్ని కారణాలవల్ల డాః చెన్నయ్య తన పదవిని బ్రహ్మాండంగా చేయబోతాడని. అటువంటి మైన కీర్తిప్రతిష్ఠలు పొందబోతాడని అనుకోవడం జరిగింది. అయన్ను గూర్చి ఈవిధంగా కలలుగన్నవారందరూ హతాశులు కావలసివచ్చింది; ఇంతలో ఇంత పతనమా అని మూర్ఛ రావలసివచ్చింది.

బాలచెన్నయ్యగారిని వ్యక్తిగతంగా న్యూనపరచడం, అప్రతిష్ఠపాలుచేయడం మా వుద్దేశ్యంకాదు. కాని పరిస్థితి అవధులు దాటిపోయినపుడు, వాతావరణం దుర్గంధభూయిష్ఠమైనపుడు ఇంకాచేతులు ముడుచుకొని కూర్చొలేక విచారంతోనే విధిలేకనే వ్రాయవలసివస్తున్నది.

ఎత్తుకుంటూనే రాజకీయం గాకాని, సమితి అధ్యక్షపదవికికాని కారకులెవరయ్యారో; ఎవరు తమ పలుకుబడిని, శ్రమను, ధనాన్ని వ్యయపరచి తనను వెలుగులోకి తీసుకొనివచ్చారో వారికే పెద్దనామం పెట్టాడు బాలచెన్నయ్య; అందరిలోనే ఆయన ప్రమాణాలు వెల్లడయ్యాయి. జిల్లాపరిషత్తు ఛైర్మెన్ అయినతర్వాత, ఆయన విశ్వరూపం వివిధరకాలలో విఖ్యాతిచెందిపోయింది. అగ్నికి వాయువు తోడైనట్లు తన కార్యకలాపాలన్నిటికీ బాలచెన్నయ్యకు వెంకటాచలం సమితి అధ్యక్షుడుగా ప్రస్తుత సర్వేపల్లి ఎం.ఎల్.ఎ. శ్రీ రామకృష్ణారెడ్డి సహాయ సహకారాలు తోడయ్యాయి. ఇప్పుడిద్దరికి గ్గాలు ఎక్కువవుతున్నాయి? రాజకీయాలలో వర్గాలు, మార్పులు సహజం; కొన్నిసమయాలలో అవి వాంఛనీయం కూడా అవుతాయి. అందువల్ల బాలచెన్నయ్య ఆనంవారినుండి నల్లపరెడ్డి వారికి; తాజాగా ఇద్దరికంటే మాదాసువారికి ముఖ్యుడు కావడాన్ని ఆక్షేపించలేము. కాని చేతికిచిక్కిన పదవులకు సంబంధించి కూడా నీతిని గాలికి వదలి, ప్రజలనేవారొకరున్నారనే స్పృహకూడా లేకుండా విచ్చలవిడిగా వ్యవహరించడం శోచనీయం కాదా? విమర్శనీయం కాదా? గర్హనీయం కాదా? చాల కాలంనుంచి ప్రతి ఒక్కరినోట చాల చాల వదంతులు వినిపిస్తున్నాయి; డబ్బు డబ్బు డబ్బు తప్ప మరోమాట మరొకరి మాట లేనే లేదనే పాట జిల్లా పరిషత్తుతో సంబంధముండే ప్రతినోట కర్ణకఠోరంగా వినబడుతూనే వుంది. జిల్లాపరిషత్తు గబ్బు పట్టిపోయిందని, దుర్గంధ భూయిష్ఠమై పోయిందని. ఆ రోడ్డున పోవాలన్నా ముక్కులు మూసుకొని పోవలసిందేనని మాట సర్వ సాధారణమైపోయింది.

మొన్న 6 తేది అనుకుంటాము. టౌన్ హాలు ఆవరణంలో ఒక సభ

—కొనసాగింపు 8వ పేజీలో

## ఇళ్ళస్థలాల సంతర్పణ!

నెల్లూరు టవున్ లో నెల్లూరేతరులైన సమితిఅధ్యక్షులు కొందరికి ఇళ్ళస్థలాల సంతర్పణ జరిగినట్లు పెద్ద పుకారుగా వుంది; ఇది వెంటనే ధృవపడలేదు.

జి.ప. ఛైర్మెన్ డాక్టర్ బాలచెన్నయ్యగారికి పొదలకూరు రోడ్డులో హైస్కూలు ప్రక్కన అరవై అంకణాల స్థలదానం జరిగిందట. పాఠకుల చెవినవేయడమే ఈవార్త వుద్దేశ్యం; అంతకంటే విశేషం లేదు.

## అవినీతి అధికార దుర్వినియోగం అవధులు దాటాయా?


# నెల్లూరు సెంట్రల్ స్కూలు

రోహిణీ నగర్ (ముత్తుకూరురోడ్డు) - నెల్లూరు-524 003

( సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్. న్యూఢిల్లీవారి పాఠ్య ప్రణాళిక మరియు బోధనాపద్ధతులతో నడుపబడు సంస్థ )

**1985-86 విద్యాసంవత్సరమునకు 5 మరియు 6 తరగతులకుకూడా ప్రవేశము కలదు.**

ప్రతి సంవత్సరము ఒక తరగతి చొప్పున పెంచుతూ 10వ తరగతి వరకు స్కూలు నిర్వహింపబడును.

## 5 మరియు 6 తరగతులకు ప్రవేశ పరీక్షలు

**20-6-85, 21-6-85 మరియు 22-6-85 తేదీలలో జరుపబడును.**

## హాస్టలు వసతి కలదు

నెల్లూరు నగరములోని బాలబాలికలకు బస్సు మరియు వ్యాను సౌకర్యము కలదు.

గమనిక 1) అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరములకు నెల్లూరు (కో-అపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వెనుక) గాంధినగర్ నందలి మా స్కూలు ఆఫీసు నందు సంప్రదించండి. 2) నెల్లూరు (కో-అపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వెనుక) గాంధీనగర్ నందలి మా స్కూలునందు JKG మరియు SKG తరగతులు నిర్వహింపబడును.

ప్రిన్సిపాల్
నెల్లూరు సెంట్రల్ స్కూలు

PHONE : 4058

చిట్టమూరు లక్ష్మీనరసారెడ్డి
ప్రెసిడెంటు

కె. ఎస్. రావు
సెక్రటరీ

ప్రోగ్రసివ్ ఎడ్యుకేషనల్ సొసైటీ, గాంధినగర్, నెల్లూరు-1.

## బడ్జెట్ చిత్రాల విజయంతో నిర్మాతలు కళ్లు తెరుస్తున్నారు

క్లాస్ సిస్టమ్‌తో తక్కువ వ్యవధిలో నే ఎక్కువ డబ్బు సంపాదించవచ్చునే ఆశతో, సినిమా రంగం మీద మోజుతో వల్లరవం మూటగట్టుకొని ఎందరో మద్రాసుకు వచ్చారు. కుక్కగొడుగుల్లా ఎన్నో కొత్త సినిమా కంపెనీలు వెలిశాయి. నటీనటుల కాల్‌షీట్లు ఇబ్బడి సంపాదించడం కోసం వాళ్ళరేట్లు విపరీతంగా పెంచేసి,

మా మద్రాసు ప్రతినిధి

కలాతోకాలేని చిత్రాలు చుట్టేసి మన రాష్ట్రం మీదికి వదలారు. మోహం మొత్తిపోయిన ప్రేక్షకులు ఆ సినిమాలను తిప్పికొట్టారు. దానితో చిత్రాల కొనుగోలుదారులు బాగా దెబ్బతిని, అయిపు లేకుండాపోయారు. వాళ్ళనే నమ్ముకున్న నిర్మాతలు అయోమయావస్థలో పడ్డారు.

"ఓ తండ్రి తీర్పు", "ముచ్చటగా ముగ్గురు" లాంటి తక్కువ బడ్జెట్‌లో తీసిన చిత్రాలు విశేషంగా ప్రేక్షకులను ఆకర్షిస్తుండటంతో నిర్మాతలు కాస్త కళ్ళు తెరిచారు. తక్కువ ఖర్చుకోసం అన్వేషిస్తున్నారు. రేటు తగ్గితే వాళ్ళకే పెరగడం సహజమే. ఇటువంటి దర్శకులు, రచయితలు, నటీనటులు సావకాశంగా, ఏకాగ్రతతో కృషిచేయడానికి వీలుంది. మళ్లీ మునుపటిలా వున్నత ప్రమాణాలుగల చిత్రాలను ఆశించవచ్చు మనం;

### హీరో అరెస్టు

బ్లూ ఫిలిమ్ కేసులో సంబంధం కలిగి, వున్నాడనే ఆరోపణ మీద హీరో సుమన్ తమిళనాడు గూండా విరోధక చట్టం కింద అరెస్టు అయిన విషయం గొప్ప సంచలనం కలిగించింది. ఈ కేసులో ఇదివరకే కస్టడీలోకి తీసుకోబడిన వీడియో లైబ్రరీ యజమాని దివాకర్ మన ఉపరాష్ట్రపతి వెంకట్రామన్‌గారి చుట్టమట. ఏమైతేనేం- నేరం అంత భయంకరమైనది. బలవంతంగా కొందరు పెద్దింటి యువతులను ఈ బ్లూఫిల్ములలో పాల్గొనేటట్లు చేయడమేకాకుండా ఆ యువతుల పెద్దలను బ్లాక్ మెయిల్ చేసి వేధించారట. దర్యాప్తులో రోజు రోజుకి విస్మయం కలిగించే ఎన్నో కొత్త విషయాలు బయటపడుతున్నాయి. నలుగురు పేరు మోసిన సినీతారలు కూడా ఈ బ్లూ ఫిల్ములలో వున్నారట. సుమన్ రిమాండ్ మరో పదిహేను రోజులపాటు పొడిగించబడింది. సుమన్ తల్లి శ్రీమతి చంద్రి మద్రాసులోని యతిరాజా కాలేజీలో చాలాకాలంగా వైస్ ప్రిన్సిపాల్‌గా వుంటూ ఇటీవలనే ప్రిన్సిపాల్‌గా ప్రమోషన

—మిగతా 10వ పేజీలో

చరిత్రపేరు చెప్పుకుని కాసులు రాల్చుకునే యత్నం చేసినా అందంగా వుంది

## పల్నాటి సింహం

పౌరుషం అనే మూడక్షరాలను కేంద్రంగా తీసుకుని, దానిచుట్టు సన్నిహిత నమ్మకాల కథను వలయాలుగా అల్లి, చరిత్ర సుగంధాలని, కంగుబద్ది అందమైన మూసలో ద్రిమ్మరిస్తే 'పల్నాటి సింహం' అయింది.

ఏమ్మెస్ రెడ్డి చిత్రాలెప్పటికప్పుడు ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకుని వస్తుంటాయి. పల్నాటిసింహమూ అంతే: చరిత్రపేరు చెప్పుకుని కాసులు రాల్చుకునే యత్నం చేశారనే అపకీర్తి ఒకవంక [illegible] అందమైన చిత్రంగా చెప్పుకోవచ్చు దీన్ని!

పల్నాటిచరిత్ర సృష్టికర్తలు బ్రహ్మనాయుడు, నాగమ్మ వంశజులైన రెండు

### సమీక్ష

కుటుంబాలు - ఇద్దరి మధ్య తరతరాలుగా వంచి వారసత్వంగా వస్తున్న పాతపగలు వృత్తాలు; వైరంతోపాటు వియ్యాలు; నాగమ్మ వంశీకులు అమూల్య చారిత్రక వస్తువులను విదేశాలకు స్మగ్లింగ్ చేయడం; బ్రహ్మనాయుడు వంశీకులు దాన్ని ప్రతిఘటించడం- ఈ ఘర్షణలో రక్తపాతం, ప్రేమలు, చివరకు రెండువంశాలూ నామరూపాలులేకుండా నాశనంకావడం.. ఇదీ కథ. అంతా కల్పితమే. పల్నాటి చరిత్రకు దీనికి ఏ సంబంధంలేదు. కేవలం ఆనాటి పేర్లు వాడుకున్నారు. అంతకు మించి నేపథ్యంలో కూడా అన్నాటి చరిత్ర జోలికిపోలేదు.

సాంఘికం, జానపదం, క్రైం ధోరణులు సమ్మిళితం చేసిన ఈ చిత్రానికి, పల్నాటిచరిత్రతో ముడిపెట్టడం ఎందుకో అర్థంకాదు, పచ్చగడ్డివేస్తే భగ్గుమనే రెండు కుటుంబాల మధ్య స్పర్ధలు,

—మిగతా 10వ పేజీలో

## కృష్ణ దర్శకుడు కూడా కాబోతున్నాడు!

కృష్ణతో "సాహసమే నా ఊపిరి" అనే చిత్రాన్ని దాసరి తీయబోతున్నారు. వాస్తవానికి కృష్ణ సాహసి అన్న విషయం అందరికీ తెలుసు. విదేశీచిత్రాలకు దీటుగా తన పద్మాలయా సంస్థద్వారా "మోసగాళ్ళకు మోసగాడు" చిత్రాన్ని రూపొందించారు. ఎన్. టి. ఆర్. తో పన్నెండేళ్ళ క్రితం "దేవుడు చేసిన మనుషులు" లాంటి మల్టీస్టారర్ చిత్రాన్ని అధికవ్యయ ప్రయాసలకోర్చి తీసి, సూపర్‌హిట్ చేయించారు. "అల్లూరి సీతారామరాజు" చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా రూపొందించారు. కలుషిత రాజకీయాలకు అద్దంపట్టే "ఈనాడు" చిత్రంతో గొప్ప సంచలనం కలిగించారు. హైదరాబాద్‌లో పద్మాలయ స్టూడియోను నెలకొల్పారు. హిందీ సినిమా రంగంలోనూ ప్రవేశించి, "హిమ్మత్‌వాలా" లాంటి చిత్రాలతో ఉత్తరాదివారిని ఆకట్టుకున్నారు. ఇటీవల నిర్మించిన "పాతాళభైరవి" హిందీచిత్రం విజయదుందుభి మ్రోగిస్తోంది. ఇంతకాలం తర్వాత కృష్ణ స్వయంగా ఒక చిత్రానికి దర్శకత్వభారం వహించడానికి నిశ్చయించారు. పేరు "సింహాసనం". తెలుగు, హిందీ భాషల్లో తయారవుతుంది. తెలుగులో కృష్ణ, జయప్రద, రాధ, మందాకిని, హిందీ "సింహాసన్"లో జితేంద్ర, జయప్రద, రాధ, మందాకిని నాయకానాయికలు. రెండు చిత్రాలకు బప్పీలహరి సంగీతదర్శకుడు. కృష్ణ డైరెక్టర్‌గా కూడా తన శక్తిసామర్థ్యాలను నిరూపించుకోబోతున్నారు. డైరెక్షనేకాక కథ, స్క్రీన్ ప్లే, ఎడిటింగ్‌తోపాటు నిర్మాతకూడాను. మహారథి తెలుగులో, ఖాదర్‌ఖాన్ హిందీలో సంభాషణలు రాస్తున్నారు. వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రాహకుడు.

——

## ఉన్నతాశయాలు కలిగిన నిర్మాత రామోజీరావు

### సినీవార్తలు

దాసరి సినిమారంగం నుంచి పత్రికారంగంలో ప్రవేశిస్తే, పత్రికారంగం నుంచి సినిమారంగంలో ప్రవేశించిన వ్యక్తి 'ఈనాడు' రామోజీరావు. ఉన్నతాశయాలు, ఉత్తమమైన అభిరుచిగల నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు. ఈయన ఉషాకిరణ్ మూవీస్ పతాకంలో నిర్మించిన 4 వ చిత్రం "మయూరి" 17 కేంద్రాలలో వందరోజులు పూర్తి చేసుకోబోతూంది. ఈ సందర్భంగా జూన్ 28న హైదరాబాద్‌లోని తారకరామా థియేటర్లో శతదినోత్సవం భారీఎత్తున జరుగుతుంది.

5 వ చిత్రం "ప్రేమించు-పెళ్ళాడు" షూటింగ్ పూర్తయింది. ఇందులో సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, శుభలేఖ సుధాకర్, వీరభద్రరావు, రాళ్ళపల్లి, హేమసుందర్, జిత్ మోహన్ మిత్ర, భానుప్రియ, కుంని, వై. విజయ, జానకి, కాకినాడ శ్యామల, సుమంగళి నటించారు. కథ- పొన్నలగడ్డ రామలక్ష్మి, మాటలు- గణేష్‌పాత్రో, సంగీతం- ఇళయరాజా, కెమెరా- ఎం. వి. రఘు, కళ- భాస్కరరాజు, కూర్పు- అనిల్ మల్నాడ్, నిర్వహణ- అట్లూరి రామారావు, స్క్రీన్ ప్లే దర్శకత్వం- వంశీ. ఆగస్టు మొదటి వారంలో విడుదలవుతుంది.

6 వ చిత్రం షూటింగ్ మే 27 న విశాఖపట్టణంలో ప్రారంభమైంది. దీనికింకా పేరుపెట్టలేదు. చంద్రమోహన్, విజయశాంతి, చరణరాజ్, పి. ఎల్. నారాయణ, వేలు, డాక్టర్ రాజశేఖర్, కాకినాడ శ్యామల, జానకి, వై. విజయ, సుమంగళి, బేబీ మహాలక్ష్మి, సత్రా వెంకటేశ్వరరావు, భీమేశ్వరరావ్. పాత్రధారులు. మాటలు- ఎం. వి. ఎస్. హరనాథరావు, పాటలు- వేటూరి, కెమెరా- నవకాంత్, కళ- భాస్కరరాజు, కూర్పు- గౌతంరాజు, నృత్యాలు- శేషు, దర్శకత్వం- టి. కృష్ణ.

### రామకృష్ణ సినీస్టూడియోస్ చిత్రం

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నందమూరి హరికృష్ణ నిర్మించే రామకృష్ణ సినీస్టూడియోస్‌వారి 14 వ చిత్రానికి ఫిబ్రవరి 7 న పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది. బాలకృష్ణ, విజయశాంతి, శరత్‌బాబు, శారద, రావు

—మిగతా 10 వ పేజీలో




# * పెండ్లిండ్లు *

## మాగుంట నిశ్చితార్థం

నిశ్చితార్థం కూడా వార్తకావడం అరుదైన విషయమే. వార్త అనేదానికి నిర్వచనంగాని, నిబంధనలు కాని, హద్దులు కాని ఏమీ లేవు. సంఘటన, వ్యక్తి, సేకరణ ప్రాముఖ్యతనుబట్టి వార్తకూడా ప్రాధాన్యత సంతరించుకుంటుంది. పెళ్ళికంటే ఆడంబరంగా, ఘనంగా వేడుకగా, మద్రాసునగరంలో నభూతో నభవిష్యతి అన్నట్లుగా, చరిత్ర సృష్టించినట్లుగా జరిగిన నిశ్చితార్థం, వార్త అవుతుంది: అందువల్లనే ఆ అపూర్వ శుభకార్యాన్ని పాఠకుల చెవినవేస్తున్నాము; పెళ్ళిళ్ళే నిరాడంబరంగా జరిగిపోవాలనే రోజుల్లో నిశ్చితార్థాన్ని ఇంత భారీగా జరగాలా అంటే అది ఒక్కొక్కరి ముచ్చట అనవలె.

ధనవంతుడు, గుణవంతుడు, బహుముఖ వ్యాపార ప్రజ్ఞావంతుడు అన్నిటికిమించి అదృష్టవంతుడు శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి తన తనయ సుమాలిని వివాహ నిశ్చితార్థాన్ని 7 తేదీ మద్రాసులోని విజయ శేష్ మహల్‌లో వైభవోపేతంగా జరిపారు.

అబ్బాయి - కడియం ప్రసిద్ధ పారిశ్రామికవేత్త శ్రీ ఆనం వెంకటరెడ్డి మనుమడు, సుప్రసిద్ధ చిత్ర పారిశ్రామికుడు శ్రీ బి. నాగిరెడ్డి కుమార్తె బిడ్డ; అంటే శ్రీ ప్రేమకుమారరెడ్డి తనయుడు శివకుమార్‌రెడ్డి–

ఈ కార్యక్రమానికి వేలమంది ఆహూతులొచ్చారు. మొత్తంమీద తలగిరిగిన ముఖ్యులెవరూ తప్పిపోలేదనుకోండి. కెమెరాల, వీడియోలకు చెప్పపాటు తీరికలేదనుకోండి. ఈ తతంగాన్ని చిన్న ఈ తరయిత కనిపించింది - ఈ నిశ్చితార్థాన్ని ఒక న్యూస్‌రీల్‌గా శర్మాజీ ఫిలింస్‌వారు సహజకవి ఎం. ఎస్. రెడ్డిగారి మాటలు వ్యాఖ్యలతో విడుదలచేస్తే కన్నుల పండువుగా నెల్లూరులోనే చూడవచ్చుగదా అని.

పెళ్ళి ఇంకెంత వైభోగంగా ఉండబోతుందో ఊహించలేము; చూడవలసిందే, అది ఇప్పుడు కాదట; అబ్బాయి అమెరికాకుపోయి చదువుపూర్తి చేసికొని వచ్చిన తర్వాతట. శుభమస్తు.

## హైదరాబాదు పెండ్లి

కావలి తాలూకా (ఇప్పుడు ఏ మండలమో మరి) చెన్నాయపాలెం వాసి ఆ గ్రామానికి చక్కని గ్రంథాలయ భవనాన్ని సమకూర్చిన దాత, హైకోర్టు న్యాయవాది శ్రీ మోదెం వెంకటరమణారెడ్డి కుమార్తె డాక్టర్ రుక్మిణి; శ్రీ పొందుగ రంగారావు కాషికారు కుమారుడు డాక్టర్ అనంత్ కళ్యాణం 7 తేది హైదరాబాద్‌లోని సింగరి వెంకటరామరెడ్డి హాల్‌లో జరిగింది.

## పేడూరు పెండ్లి

ఈ మాటంటే తరయ్య కు కోపం వస్తుందేమో - పూడబెరకబడిన గ్రామోద్యోగుల సంఘ రాష్ట్ర సంఘ అధ్యక్షుడుగా అవిరామంగా పోరాడిన అధ్యక్షుడు శ్రీ దేశిరెడ్డి దశరథరామరెడ్డి తమ్ముడు శ్రీ పాండురంగారెడ్డి కుమార్తె ఇందిర వధువు; ఇందుపూరు శ్రీ వంటి వాక వెంకారెడ్డి కుమారుడు మల్లికార్జునరెడ్డి వరుడు.

వీరి వివాహం 7 తేది టవున్‌హాలులో జరిగింది.

## కందుకూరు వరుడు కుల్లూరు వధువు

కందుకూరు రాజకీయాలలో ఒకప్పుడు చెంచురామానాయుడుగారి శిష్యుడుగా వెలిగిన శ్రీ గాదిరాజు సింహాద్రిరావు కుమారుడు, విద్యాధికుడు చంద్రశేఖరరావు; ఎం ఎస్‌సి (అగ్రికల్చరల్) బి పి ఎం. కుల్లూరు జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఉప్పుగుండూరి రామారావు కుమార్తె విద్యావతి భవాని బి. ఎస్‌సి., బి. ఎడ్. వివాహం 7 తేది శ్రీ మాదాల బాలతిమ్మయ్య కళ్యాణమండపంలో జరిగింది.

## పాటూరువారి పెండ్లి

స్వాతంత్ర్య సమరయోధులు, త్యాగధనులు కీ.శే. పాటూరు సుబ్బరామయ్య బాలసరస్వతమ్మగారల దౌహిత్రి; అంటే ఇన్‌కంటాక్సు ఇన్‌స్పెక్టర్‌గా రిటైరై ముసముసలాడే కాకాకిల్లి ఆనందంలో విశ్రాంత జీవితం గడుపుతున్న శ్రీ చక్రవర్తి కుమార్తె, ఉష బి. ఎస్‌సి., శ్రీ నూతం వెంకటశేషయ్య కుమారుడు మురళీధర్ వివాహం 8 తేది శ్రీ పొందు రంగ అన్నదానసమాజంలో జరిగింది.

## రెండు పెండ్లిండ్లు

మంచి అధికారైన నెల్లూరు డెల్టా రీమాడలింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. నాగేశ్వరరావు - డి. కె. డబ్ల్యు. కాలేజి ప్రిన్సిపాలు శ్రీమతి హేమలత గారల తమ ఇద్దరు కుమార్తెలకు 9, 12 తేదులలో నెల్లూరులో వివాహాలు జరిపారు.

రెండవ కుమార్తె పద్మిని; అనంతపూరు, శ్రీ వెంకటప్పనాయని కుమారుడు వెంకటేష్ వివాహం 9 తేది.

మూడవ కుమార్తె విజయ; హైదరాబాదు, శ్రీ హెచ్. లక్ష్మీనారాయణ కుమారుడు వెంకటేశ్వరప్రసాద్ పెండ్లి 12 తేది కాలేజి ప్రాంగణంలోనే జరిగాయి.


Kelvinator
REFRIGERATORS




sold and serviced in over 140 countries

స్టాకిస్టు (సేల్స్ & సర్వీస్)
సాయినాథన్ & కంపెని
(స్థాపితం: 1939) నెల్లూరు ఫోన్: 5078


Hurry up-Special Discount
Rs. 400/-
From 1-6-85 to 15-6-85



UB-MEC బ్యాటరీలు



ఉపయోగిస్తున్న అన్ని రంగాలలో ఉత్కృష్టంగా పనిచేస్తున్నాయి. మీకు ఉత్తమ సేవకై, దీర్ఘకాలం మన్నికకు జర్మన్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దృఢంగా నిర్మించబడినాయి. వ్యవసాయరంగంలో మీ అవసరాలకు. వ్యవసాయ యంత్రాలకు అనువైనవి. ప్రముఖ సంస్థలయిన టెల్కో, మహీంద్ర & మహీంద్ర, కిర్లోస్కర్. బి.ఇ.ఎం.ఎల్. హిందూస్తాన్ మోటార్స్ అటువంటివే మరికొన్ని యుబి మెక్ నాణ్యతను గుర్తించాయని జ్ఞప్తిలో ఉంచుకోండి.



power with punch

హోల్ సేలర్స్: భారత్ ఎంటర్‌ప్రైజెస్
23 2450 గ్రాండ్ ట్రంక్ రోడ్డు. మద్రాస్ బస్ స్టాండ్ వద్ద
నెల్లూరు - 524 003 (ఆం.ప్ర.)

Venkchu/MEC/102/85



శ్రీ గణేష్ జెరాక్స్
ఎయిర్-కండిషన్డ్
అమ్మోనియా ప్రింట్స్ (బ్లూప్రింట్స్)
జాబ్ టైపింగ్ (ఇంగ్లీష్ & తెలుగు)
డూప్లికేటింగ్
సకాలములో చేసి ఇవ్వబడును
జిల్లా కోర్టు ఎదుట నెల్లూరు
డే & నైట్ సర్వీస్ కలదు


## కళాభారతి కార్యక్రమములు

**స్థలము: టౌనుహాలు - సమయం: సా. 6-30**

- 16-6-85 ప్రొఫెసర్ T. S. రావు (గుంటూరు) బృందంవారిచే మ్యాజిక్ అండ్ హిప్నాటిజం
- 7-7-85 కుమారి కవిత (ఆనందభైరవి ఫేం) (ఏలూరు) అండ్ పార్టీ వారిచే నాట్యప్రదర్శనలు
- 18-8-85 శ్రీ రాజన్నకవి (ప్రొద్దుటూరు) గారిచే సాహిత్య ఉపన్యాసం
- 15-9-85 అయ్యగారి శ్యామసుందర్ అండ్ పార్టీ (విజయవాడ) వారిచే వీణ కచ్చేరి

ప్రతినెల ఒక సాంస్కృతిక కార్యక్రమము, సంవత్సర చందా రు. 116/- (ముగ్గురికి ప్రవేశం) ఇతర వివరములకు Rtn, M. Sankar Prasad (15/539, ఆర్. ఆర్. వీధి. (సత్రకహాలు వీధి). ఫోను 5408) గారిని సంప్రదించవచ్చును.

Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)